ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 04 .05.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు, అస్సాం, కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఈరోజు జరుగుతోంది.
2. LPG అక్రమ నిల్వలు, నల్లబజారు విక్రయాలను అరికట్టడానికి దేశవ్యాప్తంగా నిరంతర తనిఖీలు కొనసాగుతున్నాయని పెట్రోలియం, ఖనిజ వాయువు మంత్రిత్వ శాఖ తెలిపింది.
3. లిపులేఖ్ కనుమ ద్వారా రాబోయే కైలాష్ మానససరోవర్ యాత్రను నిర్వహించాలని భారత్, చైనా యోచిస్తుండటంపై నేపాల్ అభ్యంతరం వ్యక్తం చేసింది.
4. IPL క్రికెట్ లో, నిన్న రాత్రి అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ పంజాబ్ కింగ్స్‌పై నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది.

**COUNTING**:

పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు, అస్సాం, కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఈరోజు జరుగుతుంది. ఈ ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. మొదటగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు చేపడతారు, ఆపై ఉదయం 8:30 గంటలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల లెక్కింపు ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం నాటికి తొలి ఫలితాల ధోరణులు వెలువడే అవకాశం ఉంది. నాలుగు రాష్ట్రాలు ఒక కేంద్రపాలిత ప్రాంతంలో లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగేలా ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేసింది. అస్సాంలోని మొత్తం 126 సీట్లు, కేరళలోని 140 సీట్లు పుదుచ్చేరిలోని 30 సీట్లకు ఏప్రిల్ 9వ తేదీన ఓటింగ్ జరిగింది. తమిళనాడులోని మొత్తం 234 అసెంబ్లీ నియోజకవర్గాలకు పశ్చిమ బెంగాల్‌లో మొదటి విడతగా 152 సీట్లకు ఏప్రిల్ 23న పోలింగ్ నిర్వహించారు. పశ్చిమ బెంగాల్‌లో రెండో దశ కింద 142 నియోజకవర్గాలకు గత నెల 29న ఓటింగ్ జరిగింది. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా 77 కేంద్రాల్లో ప్రారంభం కానుంది. మొత్తం 294 సీట్లలో రేపు 293 అసెంబ్లీ నియోజకవర్గాలకు మాత్రమే కౌంటింగ్ జరుగుతుంది. ప్రతి కౌంటింగ్ కేంద్రం వద్ద జిల్లా పోలీసులు, రాష్ట్ర పోలీసులు, కేంద్ర బలగాల మోహరింపుతో మూడు అంచెల భద్రతా ఏర్పాట్లు చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మొత్తం 200 కంపెనీల కేంద్ర బలగాలను మోహరించారు. ఈ ప్రక్రియ అంతా రిటర్నింగ్ అధికారులు సహాయ రిటర్నింగ్ అధికారుల నియంత్రణలో ఉంటుంది. అలాగే అబ్జర్వర్లు, పోలీస్ అబ్జర్వర్లు కూడా

పర్యవేక్షిస్తారు. కౌంటింగ్ ప్రక్రియ కోసం ఒక సీనియర్ ఐపిఎస్ అధికారిని పోలీస్ అబ్జర్వర్‌గా నియమించడం ఇదే తొలిసారి. కౌంటింగ్ ప్రక్రియను సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ మైక్రో అబ్జర్వర్లతో కూడిన బృందం నిర్వహిస్తుంది. సూపర్వైజర్ కౌంటింగ్ అసిస్టెంట్లు రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులై ఉంటారు, మైక్రో అబ్జర్వర్ మాత్రం తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వ లేదా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఉద్యోగి అయి ఉండాలి. కేంద్ర ఎన్నికల సంఘం ఫాల్టా అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలను రద్దు చేసినందున, అక్కడ మే 21న తిరిగి పోలింగ్ నిర్వహించి, మే 24న ఓట్లను లెక్కిస్తారు. అందుకే పశ్చిమ బెంగాల్‌లోని 293 నియోజకవర్గాలకు మాత్రమే ఓట్ల లెక్కింపు జరగనుంది.

**NSD**

**KERALAM – COUNTING:**

కేరళలో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 140 కౌంటింగ్ కేంద్రాల్లో తుది విడత సన్నద్ధతను ఉన్నతాధికారులు సమీక్షించారు. లెక్కింపు ప్రక్రియ సజావుగా క్రమబద్ధంగా జరిగేలా కౌంటింగ్ కేంద్రాల లోపల వెలుపల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. రిటర్నింగ్ అధికారులతో సహా సిబ్బంది అందరూ కొత్తగా ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ కలిగిన ఫోటో గుర్తింపు కార్డులను తప్పనిసరిగా ధరించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది.

**NSD**

## TN – COUNTING:

తమిళనాడులో రాష్ట్ర వ్యాప్తంగా ఓట్ల లెక్కింపు సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ముందుజాగ్రత్త చర్యగా స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలు బహిరంగ ప్రదేశాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. కౌంటింగ్ ప్రక్రియకు సన్నద్ధం కావడానికి అన్ని పార్టీలు తమ పోలింగ్ ఏజెంట్లతో సమావేశాలు నిర్వహించాయి. కాగా, కౌంటింగ్ రోజున శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందని ఆరోపిస్తూ (DMK), (TVK) పార్టీలు ఎన్నికల సంఘానికి లేఖ రాశాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఈసీని కోరాయి. రాష్ట్రంలోని 234 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగిన విషయం తెలిసిందే. పుదుచ్చేరి శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కేంద్రపాలిత ప్రాంతంలోని ఆరు నిర్దేశిత కేంద్రాలలో కట్టుదిట్టమైన భద్రత మధ్య ప్రారంభమవుతుంది. ఈ లెక్కింపు ప్రక్రియ ద్వారా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మొత్తం 294 మంది అభ్యర్థుల ఎన్నికల భవితవ్యం తేలనుంది.

**NSD**

## MORN.RAJNATH SYMPOSIUM:

రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ ఈరోజు ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో 'రక్షా త్రివేణి సంగమం - వేర్ టెక్నాలజీ, ఇండస్ట్రీ అండ్ సోల్జరింగ్ కన్వర్జ్' అనే ఇతివృత్తంతో ఏర్పాటు చేసిన నార్త్ టెక్ సింపోజియంను ప్రారంభించనున్నారు. కార్యాచరణ సవాళ్లను అధిగమించడానికి అత్యాధునిక స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రదర్శించడానికి సమన్వయం చేయడానికి ఈ సింపోజియం ఒక శక్తివంతమైన వేదికగా ఉపయోగపడుతుందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ

ప్రదర్శనలో దేశవ్యాప్తంగా ఉన్న MSMEలు, ప్రైవేట్ డిఫెన్స్ టెక్ సంస్థలు, స్టార్టప్‌లు సైనిక విభాగాల్లోని ఆవిష్కర్తలు పాల్గొంటారని పేర్కొంది. తమ సరికొత్త ఆవిష్కరణలు సాంకేతికతలను ప్రదర్శించడానికి రెండు వందల ఎనభైకి పైగా కంపెనీలు ఇక్కడ స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని భారత సైన్యానికి చెందిన నార్తర్న్ కమాండ్ సెంట్రల్ కమాండ్, అలాగే సొసైటీ ఆఫ్ ఇండియన్ డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరర్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.

**NSD**

## GOVT-WEST ASIA:

పశ్చిమ ఆసియాలో మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ఇంధన సరఫరా, సముద్రయాన కార్యకలాపాలు భారతీయ పౌరులకు అవసరమైన సహాయాన్ని అందించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. LPG అక్రమ నిల్వలు, నల్లబజారు విక్రయాలను అరికట్టడానికి దేశవ్యాప్తంగా నిరంతర తనిఖీలు కొనసాగుతున్నాయని పెట్రోలియం, ఖనిజ వాయువు మంత్రిత్వ శాఖ తెలిపింది. నిన్నటి వరకు దేశవ్యాప్తంగా 1,900కు పైగా దాడులు నిర్వహించినట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఆన్‌లైన్ ఎల్‌పిజి సిలిండర్ బుకింగ్‌లు 99 శాతానికి పెరిగాయి. సుమారు 47.4 లక్షల సిలిండర్ల బుకింగ్‌లకు గాను దాదాపు 47 లక్షల గృహ వినియోగ ఎల్‌పిజి సిలిండర్లను పంపిణీ చేశారు. 46,313 మెట్రిక్ టన్నుల భారతీయ ఎల్‌పిజి సరుకుతో వస్తున్న మార్షల్ ఐలాండ్స్ జెండా కలిగిన 'ఎంటీ సర్వశక్తి' నౌక నిన్న హార్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. ఈ నౌక ఈ నెల 13న విశాఖపట్నం చేరుకోనుంది. జూన్ నెలలో చమురు ఉత్పత్తి లక్ష్యాలను పెంచడానికి పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ సూత్రప్రాయంగా అంగీకరించింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నిష్క్రమణ తర్వాత జరిగిన మొదటి వర్చువల్ సమావేశంలో వచ్చే నెలలో రోజుకు సుమారు 1,88,000 బ్యారెళ్ల చమురు ఉత్పత్తిని పెంచడానికి ఏడు ఒపెక్ ప్లస్ దేశాలు అంగీకరించాయి. యూఏఈ వైదొలిగిన తర్వాత, ఇరాన్‌తో కలిపి ఒపెక్ ప్లస్‌లో ప్రస్తుతం 21 మంది సభ్యులు ఉన్నారు.

**NSD**

## US –IRAN

పశ్చిమ ఆసియాలో కాల్పుల విరమణ ఒప్పందం ఒత్తిడిలో ఉన్నప్పటికీ, వివాదాన్ని ముగించేందుకు టెహ్రాన్ ప్రతిపాదించిన రోడ్‌మ్యాప్‌లోని కీలక అంశాలను వాషింగ్టన్ తిరస్కరించడంతో అమెరికా, ఇరాన్ మధ్య ప్రతిష్టంభన కొనసాగుతోంది. యుద్ధాన్ని ముగించే లక్ష్యంతో టెహ్రాన్ ప్రతిపాదించిన 14 పాయింట్ల ప్రణాళికపై అమెరికా స్పందించిందని, ప్రస్తుతం ఆ ప్రతిస్పందనను సమీక్షిస్తున్నామని ఇరాన్ ప్రభుత్వ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయ్ తెలిపారు. అయితే, తాను ఆ ప్రతిపాదనను పరిశీలించానని, అది ఆమోదయోగ్యం కాదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, స్పష్టం చేశారు.

**NSD**

## BIHAR KILLED

బీహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లా రతన్‌పూర్ గ్రామం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులు మరణించగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ప్రాణనష్టం పట్ల ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి తీవ్ర

సంతాపం వ్యక్తం చేశారు మరియు మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 4 లక్షల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మోతీహరి నుండి ముజఫర్‌పూర్ వైపు వేగంగా వెళ్తున్న మారుతీ స్విఫ్ట్ కారు ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు.

**NSD**

## NEPAL MANSAROVAR

లిపులేఖ్ కనుమ ద్వారా రాబోయే కైలాష్ మానససరోవర్ యాత్రను నిర్వహించాలని భారత్, చైనా యోచిస్తుండటంపై నేపాల్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ప్రాంతం తమ భూభాగమని ఖాట్మండు వాదిస్తోంది. తీర్థయాత్ర కోసం రూట్‌ను ఖరారు చేసే ముందు నేపాల్‌ను సంప్రదించలేదని ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అయితే, లిపులేఖ్ తమదేనని న్యూఢిల్లీ మొదటి నుంచీ స్పష్టం చేస్తోంది. జూన్ ఆగస్టు మధ్య యాత్ర జరుగుతుందని భారత్ ప్రకటించిన కొద్దిరోజులకే నేపాల్ నుండి ఈ అభ్యంతరం వ్యక్తమైంది.

**NSD**

## IMD

భారత వాతావరణ శాఖ (IMD) ఈరోజు ఉత్తర భారతదేశంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, బలమైన గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిస్తూ 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. ఛత్తీస్‌గఢ్, కోస్తా ఆంధ్రప్రదేశ్, తూర్పు పశ్చిమ రాజస్థాన్, గంగానది పరివాహక పశ్చిమ బెంగాల్ ప్రాంతాల్లో బలమైన ఈదురు గాలులతో కూడిన ఉరుములతో కూడిన జల్లులు పడవచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది.

**NSD**

## IPL-TARGET:

ఐపిఎల్ క్రికెట్‌లో, నిన్న రాత్రి అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో +పంజాబ్ కింగ్స్‌పై గుజరాత్ టైటాన్స్ నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఈరోజు ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్ ఈ సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

## COUNTING

All preparations are in place for counting of votes for the Assembly elections in four states- West Bengal, Keralam, Tamil Nadu, Assam-and the Union Territory of Puducherry to take place today. Voting for all 126 seats in Assam, 140 in Keralam and 30 seats in Puducherry was held on the 9th of April. Polling for all 234-Assembly constituencies in Tamil Nadu and for the first phase in West Bengal, covering 152 seats was held on the 23rd of April. Voting for the second phase in West Bengal took place on the 29th of last month for 142 constituencies. Counting of votes for West Bengal Assembly elections will be taken up tomorrow at 77 counting centres across the state. All arrangements have been made for the counting of votes tomorrow. Out of 294 seats, counting for 293 assembly constituencies in West Bengal will be held tomorrow. Three layers security arrangements for each counting centre have been made with the deployment of District police, state police and central forces. Total 200 coys of central forces have been deployed for the counting venues. The whole process will be

under the control of Returning Officers and Assistant Returing Officers. There will be Observers and Police Observers also. This is the first time Police Observers have been assigned for the counting process who will be a Sr. IPS officer. The counting process will be managed by a team of Supervisor, Counting Assistant and a micro observer. The Supervisor and the Counting Assistant will be either a state government or central government employee and the Micro Observer must be a central government or central PSU employee. The Election Commission of India has declared the polls of Falta Assembly Constituency null and void. The repoll for the Falta Assembly will be held on 21st May and the counting will be held on 24th May. That is why counting for the 293 constituencies will be held today.

**KERALAM – COUNTING:** In Keralam, all arrangements have been completed for the counting of votes for Assembly elections. Senior officials have reviewed the final round of preparations at all 140 counting centres in Keralam. Tight security arrangements have been put in place in and around the counting venues to ensure a smooth and orderly process.

**TN – COUNTING:** In Tamilnadu, all arrangements have been made to ensure smooth counting all over the State. Security has been strengthened around the strong rooms and at the counting centres and in public places as a preventive measure. All the parties have called for a meeting with their own polling agents to prepare for the counting process. DMK and TVK parties have written to the Election Commission alleging disruption and asked the EC to take steps to ensure law and order in the State for the counting day tomorrow. It is to be noted that the polling in the State went on peacefully in 234 constituencies. All the counting centres are fitted with CCTV cameras for monitoring.

**GOVT-WEST ASIA:** Government today said that it is taking all measures to ensure energy supply, maritime operations, and support to Indian nationals, amid the evolving situation in West Asia. The Ministry of Petroleum and Natural Gas has said, enforcement actions continue across the country to curb hoarding and black marketing of LPG. The Ministry said, s of yesterday, more than 19 hundred raids were conducted across the country. Online LPG cylinder bookings across the country increased to 99 percent on industry basis yesterday and around 47 Lakh domestic LPG cylinders were delivered against bookings of around 47.4 Lakh LPG cylinders.

**EVE OPEC PLUS- OIL OUTPUT:** Amid the ongoing West Asia conflict, the Organization of the Petroleum Exporting Countries (OPEC plus) have agreed in principle to raise oil output targets for June. According to the cartel's statement released after its first virtual meeting today following United Arab Emirates exit, the seven OPEC plus countries agreed to increase oil output targets by about 1,88,000 barrels per day next month. Following UAE's departure, OPEC plus has 21 members, including Iran.

**BIHAR KILLED**

In Bihar, four people were killed and one person was seriously injured in a road accident near Ratanpur village in Muzaffarpur district. Chief Minister Samrat Choudhary has expressed deep condolences over the loss of life in the accident and announced an ex-gratia of Rs 4 lakh each for the families of the deceased. According to an official, a speeding Maruti

Swift car travelling from Motihari towards Muzaffarpur collided head-on with a motorcycle coming from the opposite direction. All four occupants of the car suffered fatal injuries and died on the spot.<>

**SKS NP-II 03.05.2026**

**NEPAL MANSAROVAR**

Nepal today objected to India and China planning to conduct the upcoming Kailash Mansarovar Yatra via Lipulekh Pass, claiming that it is Kathmandu's territory. In a statement, the Nepalese Foreign Ministry said that Kathmandu was not consulted before finalising the route for the pilgrimage. New Delhi has been maintaining that Lipulekh belongs to it. Nepal's objection to the Kailash Mansarovar Yatra came days after India announced that it would be held between June and August. In a statement posted in social media, the foreign ministry said, Nepal government is clear and fully committed to its stand that Lipulekh, Limpiyadhura and Kalapani, lying in the East of the Mahakali river are its inseparable territories based on the Sugauli Treaty of 1816. The Nepalese government has reiterated its clear stand to both India and China regarding the Kailash-Mansarovar tour to be organised via Nepalese territory, Lipulekh, it said. Earlier, the Nepalese government had also requested the government of India not to conduct activities such as road construction, expansion, border trade and pilgrimage in the area, it said. The statement added that the Nepalese government has also informed China about it. Nepal claims that Lipulekh and Kalapani are its territories, whereas India maintains that the territories belong to it.

**US-IRAN**

The United States and Iran appear no closer to a breakthrough, as Washington pushes back on key elements of Tehran’s proposed roadmap to end the conflict, even as a fragile ceasefire remains under pressure across West Asia. Iran’s government spokesperson Esmaeil Baghaei said the United States has responded to Tehran’s 14-point plan aimed at ending the war, adding that the response is currently under review. US President Donald Trump, speaking to Israeli media, said he had examined the proposal and described it as not acceptable. He said Iran has "not yet paid a big enough price, signaling Washington’s tougher stance as talks remain indirect and mediated.

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has issued an orange color warning for heavy rainfall along with thunderstoms and gusty winds over several parts of North India tomorrow.Meanwhile, thundersquall with gusty winds has been forecast over Chhattisgarh, Coastal Andhra Pradesh, East and West Rajasthan, and Gangetic West Bengal.